**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.05.10.2018.**

# లారీని అజాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారకుడైన డ్రైవర్‌కు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని పెనమలూరు పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.194/2018 సెక్షన్ 427, 279, 338 ఐ.పి.సి** కేసులో నిందితుడైన కృష్ణా జిల్లా, నందిగామకు చెందిన చెలకంటి రాజు(33)పై ది.05.10.2018న 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పై నిందితుడు ది.25.03.2018వ తేది రాత్రి 2.00 గంటల సమయంలో ఎపి16టివై5157 నెంబరు గల రారీలో ఫ్లైయాష్ లోడును కొండపల్లి వీ.టి.పి.యస్‌లో తీసుకుని పులిపాక వెళ్ళుచుండగా తెల్లవారు జామున 4.00 గంటల సమయంలో ఆటోనగర్ సిరీస్ కంపెనీ దగ్గరకు వచ్చుసరికి లారీని అజాగ్రత్తగా నడిపి డివైడర్‌ను గ్రుద్దగా బుద్దుడు విగ్రహం ధ్వంసం అయ్యి తన రెండు కాళ్ళకు బలమైన గాయలు అవ్వడం జరిగింది.

ఈ క్రమంలో లారీ డ్రైవర్ చెలకంటి రాజు(33) ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆదారంగా పెనమలూరు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ యమ్.దుర్గామహేస్ గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ప్రమాదానికి కారకుడైన చెలకంటి రాజు(33)ను ది.21.08.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి పై నిందితులు నేరం ఒప్పుకున్నందున 8వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీ పి.తిరుమలరావు, ది.05.10.18న నిందితులకు ఒక్కొక్కరికి రూ.3,000 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---